నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023

JAGTIAL

పేజీలు : 12
PAGES

## ఆలోచించకుంటే ఆగమైతం

పద్నాలుగేండ్లుగా ధర్మపురి నియోజకవర్గాన్ని ఒక పంట పొలంలా కాపాడుకుంటూ వస్తున్న. ప్రజలను కంటికి రెప్పలా చూసుకున్న. కాంగ్రెస్, బీజేపీ అబద్ధాలతో వస్తున్నయి. ఇప్పుడు తప్పుడు నిర్ణయం తీసుకుంటే ఆగమైతం. కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత కథే అయితది. వారి పాలనలో పడ్డ కరెంటు కష్టాలను ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. ముక్కిపోయిన మూడు గంటల కరెంటిచ్చే కాంగ్రెస్ కావాలా..? 24గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చే బీఆర్ఎస్ కావాలా..? ఆలోచించుకోండి. గతంలో రైతుల దగ్గర పన్నులు వసూలు చేపిన చరిత్ర కాంగ్రెస్‌దైతే, ఇప్పుడు రైతులకే రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ ఇస్తున్న ఘనత బీఆర్ఎస్‌ది. ప్రజలు బాగా పేదల సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలి.

**-ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, కొప్పుల ఈశ్వర్**



# జన ప్రభంజనం

- ధర్మపురి గులాబీమయం • ఎమ్మెల్సీ కవితకు నీరాజనం
- కదిలివచ్చిన మహిళాలోకం
- అడుగడుగునా అపూర్వ స్వాగతం

..3లో

## ప్రజలతో మాది పేగుబంధం

'బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలతో ఉన్నది పేగు బంధం. కాంగ్రెస్ పార్టీకి ఉన్నది కేవలం అధికార బంధం మాత్రమే. మేం తెలంగాణ కోసం కొట్లాడిన నాడు, అధికారం లేనినాడు ప్రజల పక్షాన పోరాడినం. అధికారం ఉన్న నాడు ప్రజల కోసమే పని చేస్తున్నం. కాంగ్రెస్‌కు పెట్టే గుణం లేదు. 'అది చేస్తం, ఇది ఇస్తం.' అని ఝూటా మాటలు చెప్పి పోతారే తప్ప, ప్రజలకు ఏమీ చేయరు. ఆ పార్టీ పాలనలో కరెంట్ కష్టాలు ఎలా ఉండెనే అందరికీ తెలుసు. పదేండ్ల కిందటి వరకు కరెంటు ఉంటే వార్త. ఇప్పుడు కరెంటు పోతే వార్త. గత పాలనను, ఇప్పటి పరిస్థితులను గుర్తు చేసుకొని ఈ నెల 30న పొద్దున్నే లేచి మొదట దేవుడికి దండం పెట్టండి. ఇంట్లో ఉన్న స్విచ్ ఆన్ చేయండి. కరెంటు బుగ్గ వెలిగితేనే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయండి, లేకపోతే లేదు.

**-ధర్మపురి పట్టణ మహిళల సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

..10లో





పెగడపల్లి : రోడ్‌షోకు తరలివచ్చిన జనం

# కాంగ్రెస్‌కు ఓటేస్తే ఐదేండ్లు ఏడుపే

## యాభై ఐదేండ్ల పాలనలో చేసిందేమీ లేదు

- ఎక్కడ చూసినా వలస బతుకులే • ఇప్పుడు నమ్మితే పాథ కథే అయితది
- మంచి చేసేవారెవరు..? ముంచే వారెవరో..? ఆలోచించాలి
- కేంద్రంలోని బీజేపీతో అన్నింటి ధరలు పైపైకి • బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత• పెగడపల్లి, గొల్లపల్లి మండల కేంద్రాల్లో రోడ్‌షోలు
- ప్రజలు ఆశీర్వదిస్తే కడుపులో పెట్టుకుని చూసుకుంటా • ధర్మపురి అభ్యర్థి, కొప్పుల ఈశ్వర్

..10లో

'ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ యాభై ఐదేండ్లు పాలించి, చేసిందేమీ లేదు. నీళ్లు లేక, కరెంట్ లేక, ఇతర రంగాల్లో ప్రోత్సాహం లేక ప్రజలు ఆగమైన్రు. ఉపాధి కరువై ముంబై, దుబాయి వలసపోయి దుర్భర జీవితం గడిపిన్రు. ఇప్పుడు ఆ పార్టీకి ఓటేస్తే ఐదేండ్లు ఏడుపు తప్పదు. మళ్లీ నమ్మితే పాథ కథే అయితది. నేనొక్కటే విజ్ఞప్తి చేస్తున్న. మీకు మంచి చేసేవారెవరు.. ముంచే వారెవరో.. ఆలోచించి ఓటు వేయాలి' అని నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆమె ఆదివారం నియోజకవర్గంలో ఎంపీ వెంకటేశ్‌నేత, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో ప్రచారం చేశారు. ముందుగా ధర్మపురి నృసింహుడి ఆలయంలో పూజలు చేసి, ఆ తర్వాత పట్టణ మహిళలతో సమావేశమయ్యారు. అనంతరం పెగడపల్లి, గొల్లపల్లిలో నిర్వహించిన రోడ్ షోలకు హాజరయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వచ్చాక అన్నింటి ధరలు పెంచి పేదల నడ్డివిరిచారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి అని, ధర్మపురి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**- ధర్మపురి/ధర్మపురి రూరల్ /పెగడపల్లి/గొల్లపల్లి, నవంబర్ 19**

# మాది గరీబోళ్ల ప్రభుత్వం



జగిత్యాల రూరల్ : మండలంలోని హైదర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

- పథకాలు అమలు చేస్తూ అండగా నిలుస్తున్నాం
- మేం చేసిన పనులన్నీ మీ కండ్ల ముందే ఉన్నాయి
- దొంగహామీలతో ఎంపీగా గెలిచిన అర్వింద్ ఏం చేసిండు?
- నియోజకవర్గంలో ఒక్క పనీ చేయలే
- కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే
- అభివృద్ధి చేస్తున్నం.. ఆశీర్వదించండి
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్

..12లో

# ప్రతిపక్షాల మాటలను నమ్మద్దు



కోరుట్ల రూరల్ : నాగులపేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

- వారితో అయ్యేది లేదు.. పోయేది లేదు
- బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ తెలంగాణ
- మీ బిడ్డగా ఆశీర్వదించండి.. మీ పిల్లల భవిష్యత్తుకు భరోసానిస్తా
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఎనిమిది గ్రామాల్లో విస్తృత ప్రచారం

..12లో